# 3

# నీ కష్టములను గెలుచుట ఎలాగు (1:2-4)

నేడు ప్రపంచాన్ని భయపెడుతున్న విషయాలలో – పిల్లల పెంపకానికి, రేపటిరోజును ఎదుర్కోడానికి, తాము మోసపోతామేమోనన్న భయానికి ఉన్న సమయాన్ని ఎలా గడపాలో తెలియక తికమక పడుతున్నవారికి ఆదుకునే ఒక ఊతకర్ర కావాలి. జనులు తమకు కావలసిన రెండు అంచులను ఒక చోట కలపడానికి ప్రయాసపడుతున్నారు. వారు రోగాలొచ్చి పడినప్పుడు కలిగే బాధ ప్రీతి పాత్రమైనవారిని పోగొట్టుకొన్న కష్టములను సహించలేక పోతున్నారు. “మరణానికి తరువాత మళ్ళీ జీవితం ఉందా?” అన్న ప్రశ్న “మరణానికి ముందు *జీవితం* ఉందా?” అన్న ప్రశ్నగా మారింది.

జీవిత ప్రమాదములను ఎదుర్కొనుటకు మనము అప్పుడప్పుడు చాలా కష్టపడు తుంటాము. ఆదాము యొక్క పాపముచేత లోకములోనికి తెచ్చిన దుఃఖములు, వ్యాధులు, శ్రమలు, మరియు మరణపు స్థితులను బైబిలును అనుసరించి మనము వివరించవచ్చు. ప్రజలందరు – విశ్వాసులు మరియు అవిశ్వాసులు – ఒకే విధమైన కష్టములను మరియు శ్రమలను ఎదుర్కొంటున్నారు. జీవిత సమస్యలు మన విశ్వాసమును పరీక్షించునని మరియు మన పట్టుదలను అభివృద్ధిపరచి మనలను సంపూర్ణులునుగాను మరియు పరిపూర్ణులుగా చేయును అని చెప్పుట ద్వార ఈ స్థితిని వివరించవచ్చు. కాని, అటువంటి దెబ్బతీసే సంఘటనలలో దేనినైనా మనము ఎదుర్కొన్నట్లైతే, బైబిలును అనుసరించే దృక్పథాన్ని కోల్పోగలం.

యాకోబు, ఆచరణాత్మకమైన విశిష్టశైలిలో తన పాఠకులకు, మనకు, ఏమి జరుగునో తెలుసుకోవాలన్నట్టుగా కనబడుతుంది. కష్టముల ఉద్దేశము మరియు ఈ కష్టముల ముగింపుల ఫలితము ఏమైయుంటుందో, చెప్పిన తర్వాత వాటిని అధిగమించుడని ఆయన చెప్పుచున్నాడు. దీనిని చేయడంచేత, మన నిత్య జీవితములలో క్రైస్తవుని విశ్వాసము ఎలాగ పనిచేయవలెనో యాకోబు ప్రదర్శిస్తున్నాడు.

### జ్ఞానము కొరకు అడుగుము (1:5)

మనకు జ్ఞానము కొరతగా ఉన్నందువలన మన కష్టములను ఎదుర్కొనుటలో మనము ఓడిపోవుదుము. జ్ఞానము అంటే ఏమిటి? పాఠ్యభాగమునుండి, జ్ఞానమనగా, దేవుని యొక్క దృష్టితో పరిస్థితులను చూడగల సామర్థ్యం. జ్ఞానమనే నిత్యమైన దృష్టితో దేవుడే మనకు పరిస్థితులను చూపిస్తున్నాడు. అది సమస్తము సందర్భమునకు తగినట్టుగా ఎలా ఉన్నదో చూపిస్తుంది: మనము ఏలాగు ప్రార్థన చేయాలో, మనము చేయవలసినది ఏమిటో, సమస్యను మనము ఎలాగు అధిగమించవలెనో, ముఖ్యముగా, మనము ఎదగడానికి ఆ సమస్య మనకు ఎలా ఉపయోగపడునో అను విషయములలో సహాయపడును.

మనము మాట్లాడుచున్న ఈ రకమైన జ్ఞానము కేవలము ఒక బైబిలు జ్ఞానమే కాదు. బైబిలు జ్ఞానం ఒకనిని జ్ఞానవంతునిగా చేయును, కాని తెలివైన వానిగా చేయకపోవచ్చు. కాని

జీవితమును అర్థము చేసుకొనుటకు బైబిలును ఎలాగు *ఉపయోగించుకొనవలెనో* ఒక వ్యక్తి తెలుసుకొన్నట్టయితే మరియు జీవిత సమస్యల చిక్కులలో తన ప్రవర్తనను మరియు *యితరుల* ప్రవర్తనను నడిపించుటకు గ్రహించినప్పుడు జ్ఞానము బుద్ధిగా (తెలివిగా) మారును.

ఈ జీవితానికి అభ్యాస సిద్ధమైన అతని దృక్పథమునకు అనుగుణంగా, మంచి ఆదేశము మరియు సరళత్వమును యాకోబు ఉపదేశములో కనిపించును. “నీకు ఈ జ్ఞానము కొదువైయున్నదా? దేవునిని అడుగుము మరియు ఆయన దానిని నీకు యిచ్చుటకు ఆనందించును” అని అతను సామాన్యంగా చెప్పుచున్నాడు. దానిలాగానే! అలాంటి సరళత్వం పూర్తిగా అసహజమైనా, లేక దేవుని గురించి తెలసుకున్న విషయానికి సమర్థనైనా కావిస్తుంది. ఆయన దేవుని గురించి చెప్పిన సిద్ధాంతం ఏమిటంటే, అతడు అద్భుతమైన వాగ్దానములను చేయగలడు – మరియు తాను చేసిన వాగ్దానములను నిలుపుకొనగలడని *తెలుపగలడు.*

మనము జ్ఞానముకొరకు అడిగినట్టయితే దేవుడు జ్ఞానమును యిచ్చుటకు సంతోషించుచున్నాడని మనమందరము ఖచ్చితముగా తెలుసుకొనవలసినవారమైయున్నాము! పాత నిబంధనలో సొలొమోను ఏమి అనుభవించాడో దానికి మరియు ప్రతి క్రైస్తవునికి ఏమి కావాలని కోరుకుంటున్నాడో అను రెండిటికి మధ్య నేరుగా సహసంబంధము ఉన్నది. సొలొమోను కథను జ్ఞాపకమునకు తెచ్చుకొనుము (1 రాజులు 3). ఇశ్రాయేలీయులకు అతను రాజుగా సేవచేయుటకు నియమించబడిన తరువాత, ఒక కలలో **ప్రభువు** అతనికి ప్రత్యక్షమై, ఏమి కావలెనో కోరుకొనుమను అవకాశమును అతనికి యిచ్చాడు. దేవుని ప్రజలకు న్యాయము తీర్చుటకు మంచి చెడ్డలను వివేచించుటకు “వివేకముగల హృదయమును” యివ్వుమని సొలొమోను అడిగినప్పుడు **ప్రభువు** ఆనందించాడు (1 రాజులు 3:9). ఆయన చిత్తమును మనము చేయుటకు మనము జ్ఞానము కొరకు అడిగినప్పుడు ఆయన *ఎల్లప్పుడు* ఆనందిచునని లేఖనములలోనుండి చాలా స్పష్టమగుచున్నది. ఈ రకమైన ప్రార్థనకు ఆయన బదులిచ్చుటకు యిష్టపడుచున్నాడు.

యిలాంటి జ్ఞానము కొరకు మనము అడగాలని దేవుడు ఎందుకు కోరుకొంటున్నాడు? ఎందువలననగా, మన క్రైస్తవ ప్రార్థనావగాహనలో, ప్రార్థన మన యొక్క నైతిక అసంపూర్ణతల యొక్క ఒప్పుకోలుగలది, మరియు క్రీస్తును పోలినవారుగా ఉండుటకైన అభిలాషగలది. క్రైస్తవుడు తప్పు చేయుటకు ఒత్తిడి చేయబడుటను ఎదుర్కొనునప్పుడు (మద్యం సేవించి ప్రవర్తించడము, మత్తుమందులు వాడటము, అక్రమ లైంగిక కార్యము చేయడము మొ.), లేదా కుటుంబ సమస్యలను ఎదుర్కొనడము లేదా ప్రియమైన వారు ఎవరైనా ఒకరు మరణించినప్పుడు – తనకున్న బలముమీద ఆధారపడుటకు బదులుగా అతను దేవుని సహాయము కొరకు అడుగును. అతని ప్రార్థన యిలాగునుండును: “దేవా, దీనితో నేను వ్యవహరించలేను! కాని నీ సహాయముతో నేను దీనిని చేయగలను మరియు దానికొరకు మంచి వ్యక్తిగా ఉండగలను.” ఆ ప్రార్థన దేవుని శక్తియందు నమ్మకముంచిన క్రైస్తవ జీవిత లక్షణముగలది.

### నీ విశ్వాసమును పని చేయనివ్వు (1:6–8)

మనము 6 నుండి 8 వచనముల వరకు చదివినప్పుడు, “కాని యాకోబు, సందేహముతో నేను చాలా పోరాడుచున్నాను” అని తరుచుగా మనము చెప్పినట్టు మనలను

మనము కనుగొందము. క్రైస్తవ్యమునకు కేంద్రమైన సత్యములయందు మనము సందేహము కలిగియుంటిమని కాదు దాని అర్థము. ఉదాహరణకు, దేవుడు ఉన్నాడు అనుటను, యేసు శరీరధారియైన దేవుడని, పరిశుద్ధాత్మ చురుకుగా పనిచేయు దైవశక్తియని, మరణమునుండి యేసు యొక్క పునరుత్థానము, యేసునందు విశ్వాసము ద్వారా కృపచేతనైన రక్షణ, మరియు యేసు స్థాపించిన సంఘము యొక్క ప్రాథమిక ప్రాముఖ్యత, దేవునియొక్క చిత్తమునకు లోబడవలసిన మానవుని యొక్క అవసరతలను మనము సందేహపడము. మనము పోరాడేవి ఏవంటే: "జీవితములోని కష్ట సమయములలో మనలను నడిపించుటకు దేవుడు ఆయన శక్తిని ఉపయోగించునా?" నిజానికి, "నమ్ముచున్నాను, నాకు అపనమ్మకముండకుండ సహాయము చేయుము" (మార్కు 9:24) అని మార్కు 9లో గట్టిగా చెప్పిన తండ్రితో మనలను మనము అనేక సార్లు స్పష్టముగా కనపరచుకొందుము.

దుఃఖ సమయములలో మనకు ఆయన యొద్దనుండి జ్ఞానమును యిచ్చుటకు ఆయనయందు ఏదీ ఆటంకపరచదని యాకోబు చెప్పుచున్నాడు, కాని ఒక ఆటంకము మనయందు నిలిచియుండవచ్చు. అందువలన అతను యిలా చెప్పుచున్నాడు, "... కాని అతను సందేహం లేకుండా విశ్వాసముతో అడుగవలయును ..." (1:6). దాని అర్థం కేవలం దేవునియందు నమ్మకము ఉంచుట మాత్రమే కాదు, ఎందుకనగా ఆయన విశ్వాసులకే వ్రాయుచున్నాడు, అయితే దేవుని పిల్లలు అడుగుటవలన దేవుడు చేయగలడు మరియు చేయును అని విశ్వసించాలి.

ఈ పోరాటములలో, మనము కనీసము రెండు సమస్యలను ఎదుర్కొందుము. మొదటిది, *ఏమి* అడగవలయునో మనకు తెలియకపోవచ్చు. మనం ఒక కష్ట సమయమునందు ఆ కష్టమును తొలగించుట కొరకు దేవునిని అడుగుటకు మొగ్గు చూపువారము కదా. కాని యాకోబు చెప్పుచున్నది అది కాదు. జీవితములోని కష్ట సమయములనుండి మనము పరిపూర్ణమైన వారుగా ఉండునట్లుగా ఆయన స్పష్టముగా "జ్ఞానము"ను అడగమని చెప్పుచున్నాడు. రెండవదిగా, మనం ఎదర్కొంటున్న సమస్యకు దేవుని సహాయముతో కూడ మంచి వచ్చునని మనకు ఖచ్చితముగా ఉండకపోవచ్చు. ఈ రకమైన సన్నివేశమును వర్ణించుటకు యాకోబు ఆకర్షణీయమైన భాషాశైలిని ఉపయోగించాడు. 6వ వచనములో, "... సందేహించువాడు గాలిచేత రేపబడి యెగిరిపడు సముద్ర తరంగమును పోలియుండును" అని అతను చెప్పుచున్నాడు. అలలతో ఎగిరిపడు సముద్రము పూర్తిగా గాలి దయవలననే ఏ వైపు వీచితే ఆ వైపు మరలును. మంచి వివరణ 8వ వచనములో ఉన్నది. సందేహించు వారెవరైనా అతడు "ద్విమనస్కుడు" అని అది చెప్పుతుంది. యిక్కడ ఉపయోగించబడిన గ్రీకు పదము యొక్క అర్థము "రెండు–ఆత్మలు" అని చెప్పబడినది. యిది ఎలాగునంటే ఒక ఆత్మ "నేను నమ్ముచున్నాను" అని తీర్మానించినను, మరియు మరియొకటి బిగ్గరగా అరచుచు తిరిగి "నేను నమ్మను" అన్నట్లుగా ఉన్నది. మనుష్యుడు విభజింపబడిన విశ్వాసము గలవాడైయున్నాడు, కొన్ని సమయాలలో దేవుడు సహాయము చేయునని ఆలోచించును మరియు మరొక సమయములో ఆ నిరీక్షణను విడిచిపెట్టును మరియు పరిష్కారమును కనుకొనలేడు. ఈలాంటి వ్యక్తి Bunyan రచనయైన *Pilgrim's Progress*లోని "Mr. Look-Both-Ways" లాంటి వాడుగా ఉండును.

మనము దేవుని మీద నమ్మకము ఉంచినట్లయితే, దేవుని మార్గము ఏమైయున్నదో

తెలుసుకోకముందే ఆయన మార్గము మంచిదని గుర్తించగలము. ఈ రకమైన విశ్వాసముతో, మనము జ్ఞానము కొరకు ఆయనను అడిగితే, మనము దానిని పొందుదుము. దేవుని జ్ఞానముతో, దృఢ నిశ్చయముతో మనము ముందుకు పోగలము.

### చెడు విషయముల మీద ఆధారపడవద్దు (1:9–11)

వచనము 9నుండి 11వరకు ఒక నూతన అంశాన్ని ప్రవేశ పెట్టాడని అనేకమంది పండితులు ఆలోచించారు. ఏదియేమైనప్పటికి, ఈ పాఠ్యభాగములోని విషయములు శోధనలలో ధైర్యముగా జీవించుటకు సంబంధించిది. అదే సాధారణ అంశమునకు సంబంధించియుండునని చక్కగా అర్థము చేసుకొనుట మంచిది.[1]

మన నమ్మకమును భౌతికమైన వాటి మీద ఉంచుట వలన తరచుగా సమస్యలచేత అణగద్రొక్కబడుచున్నాము. "ధనవంతుడైన" సోదరుడు తన ఐశ్వర్యమును రక్షణగా చూచుకొనును; "పేదవాడైన" సోదరుడు, తనకు ఐశ్వర్యములేనందువలన జీవిత కష్టములను అదుపులో పెట్టుకొనలేక పోతున్నానని చెప్పుచున్నాడు. "శోధనలు" ఎలాంటి బాహ్యామైన వ్యత్యాసములనైనను తొలగించి ఐశ్వర్యముపై నూతనమైన దృక్పథము కలిగించునని యాకోబు అన్నట్టు సూచిస్తుంది.

పేదవాడైన సహోదరుడు క్రీస్తునందు అనుగ్రహింపబడిన "ఉన్నతమైన స్థితిని" బట్టి, మొట్టమొదట "అతిశయించాలని" సూచించబడింది. అతనిని రక్షించుటలో దేవుడు అతనిని హెచ్చించి మరియు అతనికి నూతనమైన విలువను మరియు గౌరవమును యిచ్చును. అతడు దేవునికి, సంఘమునకు, లోకానికి విలువైనవాడని కనుగొనును. ఈ సందర్భమును బట్టి, అయితే, "క్రీస్తు నిమిత్తము శ్రమపడుట" ప్రత్యేకమైన అవకాశమని యాకోబు మనస్సులో ఉన్నట్టు కనబడుచున్నది. ఇలాంటి ఉపదేశము లేఖనములయందంతట ఉన్నది (అపొస్తలుల కార్యములు 5:41; 2 తిమోతి 3:12; 1 పేతురు 4:16). యేసు కొరకు శ్రమపడుట క్రైస్తవున్ని ఉన్నతమైన స్థానమునకు హెచ్చించును. అది అతని పేదరికమునకు నష్టపరిహారమును చెల్లించుట కంటె అధికమైనది.

ఏ ఆదరణయైతే పేదవానిని హెచ్చించి, నూతనమైన విలువలను అనుగ్రహించినదో అదే ఆదరణ ఐశ్వర్యవంతుని కూడ వినయంగలవానిగా చేయును. ఐశ్వర్యము మరియు భోగాలకు జీవితాన్ని ముడుపు కట్టనీయక, అతని జీవితం అడవి పుష్పము కంటె శాశ్వతముకాదని శ్రమలు చూపుతున్నాయి.

> ధనవంతుడైన సహోదరుడు తనకు కలిగిన దీనదశయందు అతిశయింపవలెను. ఏలయనగా ఇతడు గడ్డిపువ్వువలె గతించిపోవును. సూర్యుడుదయించి, వడగాలి కొట్టి, గడ్డిని మాడ్చివేయగా దాని పువ్వు రాలును, దాని స్వరూప సౌందర్యమును నశించును; ఆలాగే ధనవంతుడును తన ప్రయత్నములలో వాడిపోవును (1:10, 11).

### ముగింపు

మన శోధనలను మనము ఎలా అదుపులో పెట్టగలం? మన సొంత బలముతోనా? మన భౌతికమైన ఐశ్వర్యముతోనా? మనము చేసినట్లయితే, జీవితము ఒకదాని తర్వాత మరొకటితో నలగగొట్టు దెబ్బలాంటిది. మనలను మనము వినయముగలవారుగా ఉండ

నేర్చుకొనునంతవరకు మరియు సహాయము కొరకు దేవునిని అడుగుము, ఆయన మనకు సహాయము చేయుననే నమ్మకముతో, మన కష్టములను జయించగలము.

---

సూచన

[1]Donald W. Burdick, “James,” in *The Expositor’s Bible Commentary: Hebrews-Revelation* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, n.d.).